క్లుప్తంగా

మల్లాం బ్రహ్మోత్సవాలకు ఎంపీకి ఆహ్వానం



ఎంపీ గురుమూర్తికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ చైర్మన్

చిట్టమూరు: మల్లాం గ్రామంలో జరుగుతున్న వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తిని ఆహ్వానించినట్లు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ చిల్లకూరు సాయికుమార్‌రెడ్డి బుధవారం తెలిపారు. బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఎంపీకి అందజేశామన్నారు. ఎంపీ బ్రహ్మోత్సవాలకు హాజరవుతామని తెలిపారన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు పార్థసారథిరెడ్డి, స్వామి వారి సేవకులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి



రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

వాకాడు: ప్రైవేట్ దుకాణాల్లో రైతులు కొనుగోలు చేసే ఎరువులు, పురుగులమందులకు సంబంధించి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని, లేకుంటే ఆయా షాపులపై చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ ఏడీ ఉమ పేర్కొన్నారు. ఆమె మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఏఓ దీప, సిబ్బంది లక్ష్మయ్య పాల్గొన్నారు.

జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

పెళ్లకూరు: ఉపాధ్యాయులు సమూహంగా చేరి విషయ పరిజ్ఞానంపై చర్చించడం వల్ల జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఎంఈఓ శంకరయ్య అన్నారు. బుధవారం తాళ్వాయిపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు మండలాలకు సంబంధించిన హిందీ పండితుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హెచ్‌ఎం శంకరయ్య పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్‌లో క్యాంపస్ సెలెక్షన్స్



విద్యార్థులకు ఆన్‌లైన్ కోడింగ్ పరీక్ష

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో బుధవారం స్పోవాసిస్ కంపెనీ క్యాంపస్ సెలెక్షన్స్ నిర్వహించింది. ఫైనలియర్ బీటెక్ సీఎస్‌ఈ, ఐటీ, ఈసీఈ విభాగం విద్యార్థులకు కంపెనీ హెచ్‌ఆర్ కిషోర్ ఆన్‌లైన్ కోడింగ్, టెక్నికల్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిషంధర్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీ మృతి



వెంకటస్వామి (ఫైల్)

చిల్లకూరు: ఉపాధి పథకానికి చెందిన సీనియర్ మేట్ మృతికి బుధవారం సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. పారిచెర్లవారిపాళెంకు చెందిన తిరుమలశెట్టి వెంకటస్వామి(44) ఉపాధి పథకం కూలీ. ఇతను కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఆయన మృతిపట్ల ఉపాధి సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

సూళ్లూరుపేటలో భారీ వర్షం



సూళ్లూరుపేటలో మెరుపులు

సూళ్లూరుపేట: పట్టణంలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. పట్టణంలో పలు చెట్లు కూలిపోయాయి. భారీ వర్షానికి పట్టణంలోని అన్ని రోడ్లు జలమయమయ్యాయి. రాత్రి 8 గంటల నుంచి 10 గంటలదాకా ఉరుములు, మెరుపులు, పిడుగులతో సూళ్లూరుపేట, పరిసర ప్రాంతాలు దద్దరిల్లిపోయాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు విద్యుత్ సరఫరా లేదు. బుధవారం మధ్యాహ్నానికి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

పెళ్లకూరు: ఆకాశం మేఘావృతమై రెండు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. జోరుగా కురుస్తున్న వర్షాల వల్ల చిల్లకూరు, చెంబేడు, శిరసనంబేడు, పునబాక, పాలచ్చూరు చెరువులకు వర్షపునీరు చేరడంతో వ్యవసాయ సాగు పనులు కోసం ఎదురుచూస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక సాయం

వెంకటగిరిరూరల్: పట్టణంలోని 14వ వార్డుకు చెందిన కొండా శ్రీనివాసులు అనారోగ్యంతో మృతిచెందారు. ఈమేరకు స్థానిక వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య, శ్రీనివాసులు అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేలు కుటుంబసభ్యులకు అందజేసి సంతాపం వ్యక్తం చేశారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వెంకటగిరి రూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ ప్రజలకు సూచించారు. పోలేరమ్మ ఆలయం వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, విబ్ పూజారి లక్ష్మి, కృషివిజ్ఞాన కేంద్రం గృహశాస్త్రవేత్త విజయశ్రీ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష.. ఇంటింటికి రక్ష



సూళ్లూరుపేట: నవజాత శిశువులను పరీక్షిస్తున్న వైద్యసిబ్బంది

సూళ్లూరుపేట రూరల్: గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ముమ్మరంగా సర్వే చేస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళంపాడు, కోటపోలూరు–1, మంగానెల్లూరు, కోటపోలూరు–2 సచివాలయాల పరిధిలో ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించి యాప్ ద్వారా పేర్లను నమోదు చేసి వైద్యపరీక్షలు చేస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, నవజాత శిశువులను పరిశీలించి టోకెన్లు అందజేస్తున్నారు. 104 వాహనం ద్వారా వైద్యులు కూడా గ్రామాల్లో అందుబాటులో ఉండి వైద్యపరీక్షలు అంజేస్తునట్లు పీహెచ్‌సీ వైద్యులు ఎస్.రమణయ్య తెలిపారు.

ఇంటింట ఆరోగ్య సురక్ష సర్వే

దొరవారిసత్రం: పూలతోట, కొత్తపల్లి, నెలబల్లి గ్రామాల్లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వైద్యసిబ్బంది వెళ్లి వైద్య సర్వే చేశారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరికి వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

ప్రతిఇంటా ఆరోగ్య పరీక్షలు

కోట: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో భాగంగా ప్రతిఇంటా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సమస్యను గుర్తించి యాప్‌లో నమోదు చేస్తున్నట్లు చిట్టేడు పీహెచ్‌సీ వైద్యాధికారి నాగరాజు తెలిపారు. బుధవారం కేసవరం, చెందోడులో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు చేపడుతున్న సర్వేను పరిశీలించారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఇంటింటి సర్వే అనంతరం వైద్యశిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్స అందించనున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటింట జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

రాపూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలో ముమ్మరంగా సాగుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మండలంలో ఐదు బృందాలు సర్వే చేస్తున్నట్లు చెప్పారు. బీపీ, షుగర్ పరీక్షలు చేసి, దీర్ఘకాలిక వ్యాధులున్న వారి వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. 30వ తేదీ నుంచి నిర్ణయించిన గ్రామాల్లో వైద్యసేవలు అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వేపినాపి ఆరోగ్యవైద్యులు సుదర్శనమ్మ, వైద్యసిబ్బంది లింగమూర్తి పాల్గొన్నారు.

త్వరలో వైద్యశిబిరాలు

చిల్లకూరు: మండలంలోని చేడిమాల సచివాలయం పరిధిలోని తిప్పగుంటపాళెం గ్రామంలో రక్త పరీక్షలు చేసి టోకెన్‌లు అందజేశారు. వైద్యుడు పాల్ జాన్సన్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వైద్య సిబ్బంది సర్వే చేసి వారి ఆరోగ్యంపై నివేదికలను అందిస్తారని త్వరలో ఆస్పత్రి పరిధిలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో రక్ష

గూడూరురూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలో వైద్యసిబ్బంది ఇంటింటి సర్వేను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మంగళపూరు గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పీ మాలిని, ఏఎన్‌ఎం కుమారి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా పాలిచెర్ల గ్రామంలో ఏఎన్‌ఎం కుమారి, వెందోడు గ్రామంలో ఏఎన్‌ఎం రత్నకుమారి ఇంటింటి సర్వే చేపట్టి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు.



నెలబల్లిలో వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది



కేసవరంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



చెందోడులో..



తెగచర్లలో వైద్యపరీక్షలు



రాపూరులో..



తిప్పగుంటపాళెంలో వైద్యపరీక్షలు



మంగళపూరులో..



పాలిచెర్ల గ్రామంలో..

చండీ హోమం రేపు

చిల్లకూరు: తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం చండీ హోమం నిర్వహిస్తున్నట్లు బుధవారం ఆలయ చైర్ పర్సన్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. అమ్మవారి ఆలయంలో ఆమె మాట్లాడుతూ ప్రతినెలా పౌర్ణమి పురస్కరించుకుని గతంలో అమ్మవారికి బంగారు చీర అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించేవారని అయితే రెండు నెలల నుంచి పౌర్ణమి పురస్కరించుకుని చండీ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోమంలో పాల్గొనదలచిన వారు నేరుగా ఆలయంలో రూ.1,116 చెల్లించి గోత్రనామాలు తెలియజేయాలని ఆమె కోరారు.

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు



చిల్లకూరు: ప్రభుత్వ భూమిపై నెలకొన్న వివాదాన్ని పరిష్కరించే క్రమంలో రెవెన్యూ అధికారులు బుధవారం ఆ భూమిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. మండలంలోని బూదనం సమీపంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న 1.50 ఎకరాల క్వారీ పోరంబోకు భూమి ఉంది. దీని పక్కనే ఉన్న భూమిని యజమానులు ఇటీవల ఓ సంస్థకు లీజుకు ఇచ్చారు. దీంతో లీజుకు పొందిన వారు ఆ భూమిని చదును చేసే సమయంలో తమ భూమిలోకి ప్రవేశించారని బూదనంకు చెందిన కొంత మంది వివాదానికి దిగారు. దీంతో ఆ భూమిపై వివాదం నెలకొని అటు రెవెన్యూ ఇటు పోలీసులకు ఫిర్యాదులు చేసుకోవడంతో అధికారులు రికార్డులను పరిశీలించి ఆ భూమి పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ఉందని తెల్చేశారు. ఈమేరకు ఆ భూమిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఆర్‌ఐ రమ్యస్వాతి, సర్వేయర్లు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

కోలాహలం వినాయక నిమజ్జనం

చిట్టమూరు: కోతలగుంట గ్రామంలో బుధవారం గణేష్ నిమజ్జనం కోలాహలంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పూజలు చేసి నిమజ్జనానికి గణనాథులను తరలించారు. తూపిలిపాళెం సముద్రంలో నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఉదయం స్వామి వారి లడ్డూ వేలం పాటను నిర్వహించారు. గ్రామస్తులు పోటీ పడగా నందకుమార్ అనే వ్యక్తి రూ.75 వేలకు వేలం పాటలో స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.

పండ్ల తోటలకు ప్రోత్సాహం



పల్లిపాడులో సాగును పరిశీలిస్తున్న ఆనందరెడ్డి

దక్కిలి (బాలాయపల్లి): పండ్ల తోటల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, దీనిలో భాగంగా పండ్ల తోటల విస్తీర్ణ విస్తరణ పథకం కింద రైతులకు తోటల పెంపకానికి అనేక రాయితీలు అందిస్తోందని వెంకటగిరి ఉద్యానశాఖ అధికారి ఆనందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పల్లిపాడు గ్రామం పొలాల్లో రైతులకు ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యానశాఖ ఆధ్వర్యంలో తోటల్లో కలుపు నివారణకు, కూలీల ఖర్చు తగ్గించడం కోసం, భూమిలో నీటి శాతం తగ్గకుండా ఉండడం కోసం మల్చింగ్ విధానం కూడా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విధానంలో మొక్కలు నాటే రైతులకు పలు రాయితీలు అందించి పండ్ల తోటలు విస్తీర్ణం పెంచే దిశగా ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. ప్రభుత్వ రాయితీలు పొందాలనుకునే పండ్ల తోటల రైతులు ముందుగా మొక్కలు కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే కొనుగోలుకు సంబంధించిన బిల్లులు, బ్యాంక్ వివరాలను సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీఏఏ చెంచులక్ష్మి, ప్లాంటేషన్ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గూడూరుకు సహకరించాలి



పరిసరాలను శుభ్రం చేస్తున్న పొనకా దేవసేనమ్మ

గూడూరు రూరల్: ప్రతిఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టిక్ రహిత గూడూరుకు అందరూ సహకరించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ పిలుపునిచ్చారు. గూడూరులోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో బుధవారం జరిగిన స్వచ్ఛత హీ సేవా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. విద్యార్థులతో స్వచ్ఛ భారత్‌పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పురపాలక సిబ్బంది, విద్యార్థినులకు సూచనలిచ్చారు. కళాశాల ప్రతినిధులు దేవసేనమ్మను సత్కరించారు. ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నేతలు కోదండరామయ్య, గోపాల్ యాదవ్, చిన్న, సాయి, ముని, ఇమ్రాన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక





వాలీబాల్‌కు ఎంపికైన చిట్టమూరు విద్యార్థులు, కబడ్డీలో ఎంపికైన మల్లాం విద్యార్థులు



సింహాద్రిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిట్టమూరు: మల్లాం, చిట్టమూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పీఈటీలు శ్రీధర్, భరత్ మహీపతి బుధవారం తెలిపారు. మల్లాం పాఠశాలకు చెందిన సుశాంత్, శ్రీధర్‌బాబు అండర్–14 విభాగంలో కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. అలాగే చిట్టమూరు పాఠశాలకు చెందిన అండర్–14 విభాగంలో అభి, ఫర్హానా, వాసు వాలీబాల్ క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు అర్హత సాధించారని తెలిపారు. మల్లాం, చిట్టమూరు హెచ్‌ఎంలు శ్రీనివాసులు, మీనాకుమారి ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.

కోట: నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో అండర్–14 కబడ్డీ విభాగంలో మండలంలోని వంజివాక జెడ్పీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి బొర్రా సింహాద్రి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో సింహాద్రి పాల్గొంటారని హెచ్‌ఎం నాగయ్య బుధవారం తెలిపారు. పాఠశాలలో విద్యార్థిని హెచ్‌ఎంతో పాటు పీడీ సంధాని, ఉపాధ్యాయులు అభినందించారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు, సంఘ ప్రతినిధులు

కలువాయి: మండలంలోని వెంకటరెడ్డిపల్లి జంగాల కాలనీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. బేడ బుడగ జంగం కులస్తులను ఎస్సీలుగా గుర్తించేందుకు సంబంధించిన జేసీ శర్మ కమిషన్ నివేదికకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్రానికి పంపిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాజమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు వెంకటేశ్వర్లు, రోశిరెడ్డి, బేడ బుడగ జంగం నాయకులు దుడ్డు వెంకటరాయలు, విబూది రమణయ్య, దుద్దుకూరి రమణయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం



అర్జీలు స్వీకరిస్తున్న జేసీ బాలాజీ, ఆర్డీఓ కిరణకుమార్, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరురూరల్: ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజి అన్నారు. పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణ, మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాలను అందజేశారు. జేసీ బాలాజీ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు దృష్టిపెట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాసమస్యల పరిష్కార నిమిత్తం జిల్లా స్థాయి యంత్రాంగాన్ని మండల స్థాయికి తీసుకొచ్చి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఈ అర్జీలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అదేవిధంగా ఎలాంటి సమస్యలైనా సత్వరం పరిష్కరించేందుకు బాధితులు 1902 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి చెప్పుకోవచ్చన్నారు. గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీకి రసీదు ఇవ్వడంతోపాటు సమస్యను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు అర్జీదారుడి ఫోన్‌కు సమాచారం వస్తుంటుందని పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మొత్తం 72 అర్జీలు రాగా అందులో రెవెన్యూ 53, హౌసింగ్ 4, ఏపీఎస్ఆర్టీసీ 1, ఇరిగేషన్ 1, వైఎస్సార్ బీమా 1, ఇతర శాఖలకు సంబంధించి 12 అర్జీలు వచ్చాయన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, తహసీల్దార్ లీలారాణి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సభ్యురాలు ఊటుకూరు యామిని పాల్గొన్నారు.

పెంచలకోన హుండీల ఆదాయం రూ.64లక్షలు



కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

రాపూరు: పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని హుండీల ఆదాయం రూ.64లక్షలు వచ్చినట్లు ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు. శ్రీవారి నిత్య కల్యాణ మండపంలో బుధవారం హుండీల్లోని కానుకలను లెక్కించారు. ఈఓ వివరిస్తూ 53 రోజులకుగాను కానుకల లెక్కింపులో రూ.64లక్షల నగదు, 162 గ్రాముల బంగారం, 3కేజీల 720 గ్రాముల వెండి, వివిధ దేశాల కరెన్సీ వచ్చినట్లు చెప్పారు. అలాగే అన్నదాన సత్రం హుండీలో రూ.4.82లక్షలు వచ్చిందన్నారు. జిల్లా దేవదాయశాఖ సిబ్బంది, బ్యాంకు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యతతో మెరుగైన బోధన



డక్కిలిలో శిక్షణ కార్యక్రమం



బాలాయపల్లి హైస్కూల్‌లో..

డక్కిలి: ప్రభుత్వ పాఠశాలల్లో నూతన సాంకేతికతో విద్యార్థులకు మెరుగైన బోధన చేపట్టాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం డక్కిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంఈఓ–2 జగదీష్ బాబు, రిసోర్సుపర్సన్‌లు డి. పెంచలయ్య, సీహెచ్ సురేష్ పాల్గొన్నారు. అదేవిధంగా డక్కిలి హైస్కూల్‌లో వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో హైస్కూల్ ఉపాధ్యాయులకు భౌతికశాస్త్రం సబ్జెక్ట్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. కో–ఆర్డినేటర్‌లుగా నాగరాజు వ్యవహరించారు.

సులభరీతిలో విద్యా బోధన..

డక్కిలి:(బాలాయపల్లి) సులభరీతిలో విద్యార్థులకు బోధన అందించాలని బాలాయపల్లి ఎంఈఓ–2 బీరం ప్రదీప్ తెలిపారు. బాలాయపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమం జరిగింది. అదేవిధంగా డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి మండలాల్లో పనిచేసే హిందీ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్‌గా రవీంద్రనాథ్‌రెడ్డి వ్యవహరించారు.

పోషకాహారంతో తల్లీబిడ్డ క్షేమం



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న పీడీ జయలక్ష్మి, సీడీపీఓ మెహబూబి

గూడూరురూరల్: బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారని ఐసీడీఎస్ తిరుపతి జిల్లా పీడీ జయలక్ష్మి అన్నారు. పట్టణ సమీపంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో జాతీయ పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పీడీ జయలక్ష్మి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత వంటి సమస్యలు లేకుండా తల్లీ బిడ్డ ఇద్దరూ శక్తివంతులుగా ఉంటారన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా తోడ్పాటు ఉంటుందని తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆహారంతో పోషక విలువలు తెలుసుకుని కుటుంబసభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి సారెను అందజేశారు. సీడీపీఓ మెహబూబి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.